# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

సోమవారం 23 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 23, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES





# పూల సింగిడి

జిల్లాలో ఘనంగా సద్దుల బతుకమ్మ

- సంబురంగా ఆడిపాడిన ఆడబిడ్డలు
- ఊరూరా గౌరమ్మకు ఘనవీడ్కోలు
- కరీంనగర్‌లో పాల్గొన్న మంత్రి గంగుల
- తిమ్మాపూర్‌లో హాజరైన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్



'సద్దుల' సంబురం అంబరాన్నంటింది.. జిల్లా 'పూల సింగిడి'ని తలపించింది.. ఆదివారం ఉదయం నుంచే ఆడబిడ్డల సందడి మొదలైంది.. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను కూడళ్ల వద్దకు చేర్చి ఆడిపాడగా, ఊరారా జాతర సాగింది.. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు గౌరమ్మ ఉయ్యాలో..' అంటూ మహిళలు పాటలతో హోరెత్తించగా వాడవాడలా మార్మోగింది.. అనంతరం డ్యాంతోపాటు చెరువులు, కుంటలు, కాలువలు, ఘాట్‌ల వద్ద నిమజ్జనం చేసి, 'పోయిరా గౌరమ్మా.. పోయిరావమ్మా' అంటూ వీడ్కోలు పలికింది.. ఆ తర్వాత వాయినాలు ఇచ్చుకుని, సంబురంగా ఇంటి దారి పట్టడంతో వేడుక ముగిసింది.

- కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 22

..10లో



కరీంనగర్: మంకమ్మతోట సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు



కరీంనగర్‌లోని గణేశ్‌నగర్‌లో బతుకమ్మ వేడుకల్లో మంత్రి గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్‌రావు

## విజయీభవ

- చెడుపై మంచి విజయం సాధించిన రోజు
- కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా దసరాకు ఘనంగా ఏర్పాట్లు

..మధ్యపేజీలో










